తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org


ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

సోమవారం 20 జూలై 2026

పేజీలు : 8


Follow :



## భద్రాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొంగులేటి

### అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం జూలై 19 (జనంసాక్షి) :**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కూడా స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ ప్రధాన అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించిన మంత్రి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో సస్యశ్యామలంగా ఉండాలని శ్రీ సీతా రాము ల వారిని ప్రార్థించారు. అనంతరం ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులను



నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఆలయ ఈవో కె దామోదర్ రావు, దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూరు చెరువు కట్ట మరమ్మతులు నాణ్యతతో పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే మందుల సామెల్

**మోత్కూరు, జూలై 19 (జనంసాక్షి):**మోత్కూరు చెరువు కట్ట మరమ్మతు పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం చెరువు కట్ట వద్ద కొనసాగుతున్న మరమ్మతు పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల వద్ద సంబంధిత ఐబీ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)తో ఫోన్‌లో మాట్లాడి, పనులు పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణతోనే నాణ్యతతో కూడిన పనులు జరుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాత చెరువు కట్టకు ఏమాత్రం తీసిపోకుండా బలమైన నిర్మాణంతో మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

## మణుగూరు ఘటనపై నిష్పక్షపాత విచారణ.. బీట్ అధికారికి సస్పెన్షన్

### మణుగూరు ఘటనపై నిష్పక్షపాత విచారణకు అటవీ శాఖ ఆదేశాలు:జిల్లా అటవీ అధికారి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 19 (జనంసాక్షి):** ఆదివాసి రైతులు ఫారెస్ట్ అధికారుల మధ్య జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో సమాచారాన్ని అందిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ క్షేత్ర అధికారి ఆదివారం తెలిపారు.

మణుగూరు డివిజన్‌లో 17 జూలై 2026న మొక్కల పెంపకం మరియు అటవీ భూమి పరిరక్షణ పనుల సందర్భంగా జరిగిన ఘటనను, అలాగే మీడియా మరియు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం అవుతున్న వీడియోలను అటవీ శాఖ తీవ్రంగా పరిగణించింది.ప్రతి పౌరుని, ముఖ్యంగా మహిళల గౌరవం మరియు భద్రతకు అటవీ శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. అదే సమయంలో, వీడియోలో కనిపించే ఘటనకు ముందు జరిగిన పరిణామాలు, ప్రభుత్వ పనులకు కలిగిన ఆటంకం, యూనిఫాంలో ఉన్న అటవీ సిబ్బందిపై జరిగినట్లు చెబుతున్న దాడి సహా మొత్తం సంఘటనల క్రమాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

పారదర్శకత మరియు బాధ్యతను నిర్ధారించేందుకు వెంటనే ఈ క్రింది చర్యలు తీసుకోబడ్డాయి

- వీడియోలో మహిళతో జరిగిన తోపులాటలో కనిపించిన ఫారెస్ట్ బీట్ అధికారిని విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్‌లో ఉంచడం జరిగింది. సస్పెన్షన్ అనేది తాత్కాలిక పరిపాలనా చర్య మాత్రమే; దోషిగా నిర్ధారించినట్లు భావించరాదు.
- కిన్నెరసాని ఫారెస్ట్ డివిజనల్ అధికారి అధ్యక్షతన, చంద్రుగొండ మరియు యానంబైల్ ఫారెస్ట్ రేంజ్ అధికారులు సభ్యులుగా ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీ ఏర్పాటు చేయబడింది.
- సంబంధిత పర్యవేక్షణ మరియు క్షేత్రస్థాయి అధికారుల నుంచి వివరణలు కోరబడ్డాయి.
- అసలు వీడియోలు, ఫోటోలు, వైద్య నివేదికలు మరియు అధికారిక రికార్డులను భద్రపరిచి విచారణ కమిటీకి అందజేయడం జరుగుతోంది.
- పోలీసు శాఖ మరియు ఇతర సంబంధిత అధికారులకు అటవీ శాఖ పూర్తి సహకారం అందిస్తుంది.

విచారణ కమిటీ మొత్తం ఘటనను పరిశీలించి, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా వ్యక్తిగత




బాధ్యతను నిర్ధారిస్తుంది. దుర్వ్యవహారం, నిర్లక్ష్యం లేదా అవసరానికి మించిన బలప్రయోగం జరిగినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయి.

ఈ ఘటనను ఏ రెండు వర్గాల మధ్య లేదా సమాజాల మధ్య వివాదంగా చూడరాదని అటవీ శాఖ స్పష్టం చేస్తోంది. అత్యంత విలువైన ప్రభుత్వ అటవీ భూమిని రక్షించడం మరియు మంజూరైన మొక్కల పెంపకం పనులను అమలు చేయడం శాఖ యొక్క చట్టబద్ధమైన బాధ్యత.దూర ప్రాంతాల్లో, క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది సేవలను శాఖ గౌరవిస్తుంది. నిజాయితీగా, చట్టబద్ధంగా మరియు సంయమనంతో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి శాఖ పూర్తి సంస్థాగత మద్దతు కొనసాగుతుంది.భవిష్యత్తులో ఇలాంటి సున్నితమైన క్షేత్రస్థాయి కార్యక్రమాలు తగిన ముందస్తు ప్రణాళిక, పోలీసు సమన్వయం, మహిళా సిబ్బంది నియామకం మరియు నిరంతర అధికారిక వీడియో రికార్డింగ్‌తో మాత్రమే నిర్వహించబడతాయి. పూర్తి వాస్తవాలను నిష్పక్షపాత విచారణ ద్వారా వెలికితీయడానికి ప్రజలు మరియు మీడియా సహకరించాలని, అసంపూర్ణమైన లేదా ఎంపిక చేసి ప్రసారం చేసిన వీడియోల ఆధారంగా ముందస్తు నిర్ణయాలకు రావద్దని అటవీ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

ప్రభుత్వ అటవీ భూముల పరిరక్షణతో పాటు ప్రజల గౌరవం, భద్రత, పారదర్శకత మరియు న్యాయబద్ధతను కాపాడేందుకు అటవీ శాఖ కట్టుబడి ఉంది.

## భూముల రీ–సర్వే పనులు గడువులోగా పూర్తి చేయాలి

### అటవీ-రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం /బూర్గంపహాడ్ జూలై 19 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూముల రీ–సర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు అటవీ?రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని భూముల రీ–సర్వే పురోగతి, అటవీ?రెవెన్యూ భూ సమస్యలు, పోడు భూముల అంశం, పాల్వంచ శ్రీనివాస గుట్ట అభివృద్ధిపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. జిల్లాలో 70 గ్రామాల్లో చేపట్టిన రీ–సర్వేలో ప్రస్తుతం 14 గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయని, వాటిలో ఐదు గ్రామాల్లో పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన గ్రామాల్లో కూడా పనులను గడువులోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పాల్వంచలో రీ–సర్వే పనుల పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, జాప్యం, నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. రీ–సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అవసరమైన సర్వేయర్లు, రోవర్ పరికరాలు, సాంకేతిక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి రెవెన్యూ, అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి భూ వివాదాలను చట్టబద్ధంగా పరిష్కరించాలని, ప్రతి నెలా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పోడు భూముల విషయంలో కొత్త ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, గతంలో సాగు చేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని మంత్రి సూచించారు. అనంతరం పాల్వంచ శ్రీనివాసగుట్ట అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి రహదారి నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు శ్రీనివాసగుట్టను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్ రీ–సర్వే పనుల పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, అటవీ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా నూతన పట్టు వస్త్రాలయ కార్యక్రమం.. దుబ్బ కుటుంబానికి ప్రముఖుల శుభాకాంక్షలు

**హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**

**వీడియో కాల్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ ఈటెల రాజేందర్**

గుర్రంపోడు, జూలై 19 (జనంసాక్షి)

ప్రముఖ సామాజిక, వ్యాపార దిగ్గజాలు దుబ్బ పద్మలత – దుబ్బ శ్రీనివాస్ గుప్తా దంపతుల కుమారుడు దుబ్బ దేవాన్ష్ గుప్తా, కుమార్తె దుబ్బ అక్షర గుప్తాల శుభకార్యం శనివారం సాయంత్రం పెద్ద అంబర్‌పేట్‌లోని ఎస్.ఎన్.ఆర్ కళా కన్వెన్షన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా సాగిన ఈ 'నూతన పట్టు వస్త్రాలయ కార్యక్రమం'లో దేవాన్ష్ గుప్తా, అక్షర గుప్తా ఇద్దరూ నూతన పట్టు వస్త్రాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ మంగళకర వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ, సామాజిక మరియు వ్యాపార రంగాల నుండి పెద్ద సంఖ్యలో ప్రముఖులు హాజరై సందడి చేశారు.తరలివచ్చిన వీఐపీలు.. రాజకీయ ప్రముఖుల ఆశీస్సులు:ఈ శుభకార్యానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తదితరులు విచ్చేసి పిల్లలిద్దరినీ ఆశీర్వదించారు. కాగా, మాజీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రత్యేకంగా వీడియో కాల్ ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి, పిల్లలకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో పటాన్ చెరువు కార్పొరేటర్ సోపన్న దేవ్, మాజీ మంత్రి మధు యాష్కి గౌడ్, మహేష్ గార్ల, లాయర్ సంతోష్ రెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, నల్లగొండ మందడి సైదిరెడ్డి, రామారావు, రాజేష్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, ఎల్లన్ రెడ్డి, కడారి అంజయ్య, రావుల రాజు, నల్ల శ్రీరాములు, బచ్చన బోయిన శ్రీను, నాగార్జున చారి తదితరులు పాల్గొని నూతన వధూవరుల తరహాలో మెరిసిపోతున్న పిల్లలకు దీవెనలు అందజేశారు.సందడి చేసిన నాయకులు:ప్రముఖ నాయకులు నాగలవంచ తిరుపతి రావు, కృష్ణ గౌడ్, పోలే రామచంద్రం, కుర్మారెడ్డి, జాల మల్లేష్, వేముల యాదయ్య, సైదిరెడ్డి, చాణిక్య, గుడిగుంట్ల శ్రీనయ్య, ఓంకారం తదితర ప్రముఖులు ఈ వేడుకలో ప్రత్యేకంగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

కోదాడ( జనంసాక్షి):

క్రీడలు విద్యలో ఒక భాగమని విద్యార్థులందరూ చదువుతో పాటు క్రీడలలో రాణించాలని మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు ఆదివారం కోదాడ బాలల ఉన్నత పాఠశాలలో వాలీబాల్ క్రీడాకారులకు డి కోదాడ వాలీబాల్ అసోసియేషన్ వారు అందించిన క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు అనంతరం ఇటీవల పంజాబ్ నగరంలో నిర్వహించిన జాతీయ షూటింగ్ బాల్ పోటీలలో రాష్ట్ర జట్టు తరఫున పాల్గొన్న కోదాడ పట్టణానికి చెందిన చరణ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకులుబి కే ఆర్ ట్రస్ట్ చైర్మన్ బద్దం భద్రారెడ్డి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు నయీమ్, చెరుకు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### వర్షాల కోసం మేళ్లచెరువులో యాదవుల ప్రత్యేక పూజలు

**శంభు లింగేశ్వరుడికి, గంగమ్మకు జలాభిషేకం, జోరు పాయసం**

మేళ్లచెరువు జనంసాక్షి



శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం మరియు అనుసంధాన గంగమ్మ దేవాలయంలో మేళ్లచెరువు యాదవులు వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, గంగమ్మ తల్లికి జోరు పాయసం పోసి జలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యాదవ కులస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

తుర్కపల్లి ,జూలై (జనంసాక్షి)

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం హెచ్ అండ్ హెచ్ సంస్థ వారు స్పోర్ట్స్ డ్రెస్సును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కృష్ణారావు ,చిత్రలేఖ లు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమల్ల వెంకటేశం, ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ ,సంస్థ ప్రతినిధులు సతీష్, ఆరాధన, తరుణ్, మాధవి, శివ, వీరభద్ర రావు, కృష్ణకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు రాధిక, మీనా దేవి, రమేష్, రజియా సుల్తానా, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ భాగ్యలక్ష్మి, అనూష ,విద్యార్థులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాదు రోడ్డులో గల మల్లెలగట్టు శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా ట్రస్ట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండారు సుధాకర్ (రాము), ప్రధాన కార్యదర్శిగా మారం భాస్కర్ రెడ్డి, కోశాధికారిగా పాంపాటి శ్రీధర్ లను ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

## సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం

**○ఇకపై నేరుగా పంచాయతీల ఖాతాల్లోకే నిధులు**

**○హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి**

కొండమల్లేపల్లి, జూలై 19 (జనంసాక్షి):

గ్రామపంచాయతీల బలోపేతం, ఆర్థిక పరిపుష్టి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాలకు శుభవార్త చెప్పారు. పల్లెల వికాసమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు పూర్తిస్థాయి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించింది. గ్రామ పంచాయతీలకు వచ్చే సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీ ఖాతాల్లో కాకుండా నేరుగా ఆయా పంచాయతీల సొంత బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకునేలా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలో తగిన మార్పులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించడం చారిత్రాత్మక నిర్ణయమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట సవరణ నిబంధనను అమలు చేయడానికి వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 70(3)కి సవరణలు చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపడం చాలా సంతోషం అన్నారు. గత విధానం ప్రకారం గ్రామపంచాయతీలకు పన్నులు, ఇతర వనరుల ద్వారా వచ్చే సొంత ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్రెజరీ ఖాతాల్లో జమ చేయాల్సి వచ్చేది. దీనివల్ల గ్రామాల్లో అత్యవసర పనులు చేపట్టాలన్నా పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలన్నా వీధి దీపాల నిర్వహణ చూసుకోవాలన్నా నిధుల విడుదల కోసం సర్పంచులు ట్రెజరీల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రభుత్వ అనుమతులతో పాటు సాంకేతిక కారణాల వల్ల నిధులు డ్రా చేయడంలో తీవ్ర జాప్యం జరిగిదని గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేదన్నారు. ఈ ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత వ్యవస్థకు స్వస్తి పలికి బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లోని సొంత ఖాతాల్లో జమ చేసుకునే వెసులుబాటును ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ నూతన విధానం అమల్లోకి రావడం వలన గ్రామాల్లో వసూలయ్యే ఆస్తి పన్నులు, నల్లా ఫీజులు, లేఅవుట్ ఫీజులు, ఇతర రూపాల్లో వచ్చే సొంత ఆదాయం నేరుగా పంచాయతీల స్థానిక బ్యాంకు ఖాతాల్లోనే ఉంటాయన్నారు. దీనివల్ల నిధుల వినియోగంలో సర్పంచులకు, పంచాయతీ పాలకవర్గానికి పూర్తి స్వేచ్ఛ లభిస్తుందని తెలిపారు. ట్రెజరీలతో



సంబంధం లేకుండా నేరుగా గ్రామ అవసరాలకు తక్షణమే డబ్బులను డ్రా చేసుకునే వీలుంటుందని ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచులతో పాటు స్థానిక సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. నిధుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తప్పుతాయని అయన ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు చట్ట సవరణ చేశారు. ఈ నూతన విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా అమలు చేయబోతున్నారన్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణ పల్లెలు ప్రగతి పథంలో దూసుకుపోతాయని స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు పాల్గొనాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి**

నూతనకల్ జూలై19 (జనంసాక్షి)



ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని బిఎల్ఓ లకు బిఎల్ఎలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్టమల్లారెడ్డి కోరారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడంతో పాటు అనర్హ పేర్లను నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని వారు సూచించారు. ఆదివారం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బూత్ స్థాయి నాయకులు, బీఎల్ఏలు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఇంటికి చేరుకుని ఓటరు నమోదు సవరణ మార్పులు తొలగింపుల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హత కలిగిన ఓటరు మిస్ కాకుండా చుచుకోవాల్సిన భాధ్యత మన బిఎల్ఏ లపై ఉన్నదని అవసరమైన సవరణలు మార్పులు లేదా కొత్త ఓటరు నమోదు కొసం సంబంధిత బిఎల్వో లను సంప్రదించాలని ఓటర్ల జాబితా ను పారదర్శకంగా ఖచ్చితంగా రూపొందించడం లో ప్రజల సహకారం ఎంతో కీలకమని, ప్రభుత్వం ఆగస్టు 3, వరకు గడువు పొడగించడంతో ప్రతి ఒక్క ఓటరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మండల ప్రజలను కోరారు.

## ఆర్థిక సహాయం చేసిన గ్రామ ప్రజలు

వలిగొండ, జూలై 19 (జనంసాక్షి )



మండలంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన శ్యామల శివకుమార్ అనారోగ్యంతో మరణించగా. ఆ గ్రామానికి చెందిన గ్రామస్తులు అందరూ కలిసి చేసిన మొత్తం 80,500 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆదివారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం

**భద్రాద్రి కొత్తగూడెం /జులై 20 /జనంసాక్షి**


ప్రజలకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్తును అందిస్తామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రొంపేడు గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడారు.జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేస్తూ విద్యుత్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటు, విద్యుత్ లైన్ల ఆధునికీకరణ, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు .

తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

సింగరేణి కార్మికులతో పాటు విద్యుత్ రంగ సంస్థల ఉద్యోగుల భద్రత కోసం ప్రమాద బీమా పథకాలు అమలు చేస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.20 కోట్ల ప్రమాద బీమా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.

గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా విస్తృత కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పోడు భూముల హక్కులు పొందిన గిరిజన రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా ఉచిత సౌర విద్యుత్, బోర్ బావులు, పంపుసెట్లు, డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు.



వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పుల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలోని 108 అత్యవసర సేవల తరహాలో విద్యుత్ శాఖలో ప్రవేశపెట్టిన 'పవర్ అంబులెన్స్' సేవల ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, అవసరమైన పరికరాలు, సాంకేతిక సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 165 పవర్ అంబులెన్స్‌లు ప్రజలకు సేవలందిస్తున్నట్లు వెల్లడించారు.

ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రొంపేడు, ముత్యాలంపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతమై, విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయంగా పనిచేస్తుందని అన్నారు .

ఈ కార్యక్రమాల్లో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- రొంపేడు గ్రామంలో 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన
- ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం
- విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం.
- 1912 టోల్ ఫ్రీ సేవలు, పవర్ అంబులెన్స్‌లతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు.
- సింగరేణి అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణతో అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలి.
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## భూగర్భ జలాలు, తాగునీరు, వ్యవసాయంపై ఫోకస్..

### ఎల్ నినో ప్రభావంపై ఉమ్మడి నల్గొండ జిల్లాకు కార్యాచరణ ప్రణాళిక:నేడు మంత్రుల సమీక్ష

**నల్గొండ, జూలై 19,(జనంసాక్షి):**



ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై సోమవారం జూలై 20 నల్గొండలోని ఉదయాదిత్య భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు,పార్లమెంట్ సభ్యులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,జిల్లా అధికారులు పాల్గొననున్నారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే సమీక్షలో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాలు,తాగునీటి నిర్వహణ, వ్యవసాయం,ఉద్యాన, పశు సంవర్ధక, సాగునీరు, విద్యుత్, వైద్య ఆరోగ్య తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.సమీక్షకు సంబంధించి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో నివేదికలు సిద్ధం చేయాలని, గత సంవత్సర పరిస్థితులతో పోల్చి విశ్లేషణతో పాటు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎల్ నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సూచనలు కూడా నివేదికల్లో పొందుపరచాలని సూచించారు.నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల వారీగా ఎల్ నినో ప్రభావిత పరిస్థితులను ప్రజాప్రతినిధులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నట్లు తెలిపారు. సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.ఇదిలా ఉండగా, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని, జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**



సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ గ్రాండ్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన అఖిలపక్ష పార్టీలు,ప్రజా సంఘాలతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట వంటి ప్రధాన వాణిజ్య, విద్యా, పారిశ్రామిక కేంద్రాన్ని బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ నుంచి తొలగించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గత ఐదు దశాబ్దాలుగా సూర్యాపేటకు రైల్వే సౌకర్యం వస్తుందని చెబుతున్నప్పటికీ ఇప్పటికీ ఆ కల నెరవేరలేదన్నారు.తాజాగా ప్రతిపాదిత మూడో అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను పక్కన పెట్టడం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను దెబ్బతీసిందని పేర్కొన్నారు.సూర్యాపేట పట్టణానికి ఉన్న వాణిజ్య ప్రాధాన్యం, జనాభా, విద్యా సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, రైస్ మిల్లులు, జాతీయ రహదారి 65పై ఉన్న వ్యూహాత్మక స్థానాన్ని దృష్టిలో ఉంచుకొని బుల్లెట్ ట్రైన్ మార్గంలో సూర్యాపేటను తప్పనిసరిగా చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ సాధన కోసం దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకువచ్చి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధిస్తామని అన్నారు. అవసరమైతే ప్రజాభిప్రాయ సేకరణ, ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

ఈ నెల 20న బుల్లెట్ ట్రైన్ సాధనకై సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నాకు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ గా ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు గౌరవ సలహాదారులుగా పెద్దిరెడ్డి గణేష్, చెన్నోజు రమణాచారిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, పెద్దిరెడ్డి రాజా, మల్లు నాగార్జున రెడ్డి, మండారి డేవిడ్ కుమార్, కొత్తపల్లి శివకుమార్, బూర వెంకటేశ్వర్లు, వరికుప్పల వెంకన్న, గట్ల రమాశంకర్, ఇస్మాయిల్, మీలా మహదేవ్, కొల్లి మధుసూదన్ రావు, డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, నూకల సుదర్శన్ రెడ్డి, అనుములపురి రవిబాబు, పెద్దిరెడ్డి గణేష్, తల్లమల్ల హసేన్, చిన్నోజు రమణాచారి, మట్టిపెల్లి సైదులు, భూపతి రాములు, పేర్ల నాగయ్య, తుక్కాని మన్మథ రెడ్డి, చల్లమల్ల నరసింహ, అనంతుల మధు,రేపాక లింగయ్య, ఆవుల నాగరాజు, పోలెబోయిన కిరణ్, గుండాల సందీప్, నవిల ఉపేందర్, ధనియాకుల శ్రీకాంత్, సట్టు నాగయ్య, నల్లెడ మాధవరెడ్డి, ఎండి ఫక్రుద్దీన్, తంగుళ్ల జనార్ధన్, బోల్లెద్దు వెంకటరత్నం, నీలా శ్రీనివాస్, షేక్ నజీర్, నారబోయిన వెంకట్, కక్కిరేణి చంద్రశేఖర్, మధు గౌడ్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ కోర్టుల రద్దు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

## - మంత్రి పొంగులేటికి భద్రాచలం బార్ అసోసియేషన్ వినతి

**భద్రాచలం జూలై 19 (జనంసాక్షి)**
ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ కోర్టుల వ్యవస్థను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఆర్.టి. నెం.70 ను వెంటనే ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సారపాకలోని ఐటీసీ?పీఎస్‌పీడీ అతిథి గృహంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మొబైల్ కోర్టుల రద్దుతో మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు సకాలంలో న్యాయం అందడం లేదని, సివిల్ వ్యవహారాలను ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లకు అప్పగించడం వల్ల పరిపాలనా బాధ్యతలతో వారు న్యాయ విచారణలకు తగిన సమయం కేటాయించలేక పోతున్నారని అసోసియేషన్ పేర్కొంది. దీంతో గిరిజనులు న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, వారి ఆర్థిక పరిస్థితిపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని వివరించింది.



మొబైల్ కోర్టులు తాత్కాలిక వ్యవస్థ కాదని, 2006లో వచ్చిన మలోత్ తిరిపి వర్సెస్ మలోత్ రుక్మిణి కేసు తీర్పులో దీనిపై స్పష్టత ఉందని అసోసియేషన్ గుర్తు చేసింది. ప్రభుత్వం ఆధారంగా పేర్కొన్న తీర్పులు, హైకోర్టు ఉత్తర్వులు తుది తీర్పులు కావని, సివిల్ న్యాయాధికారాలను తిరిగి ఆర్డీవోలకు అప్పగించాలని ఎక్కడా స్పష్టమైన ఆదేశాలు లేవని తెలిపింది. మొబైల్ కోర్టుల రద్దు రాజ్యాంగంలోని ఆర్టికల్?21 కల్పించిన త్వరితగతి న్యాయ హక్కుకు విరుద్ధమని పేర్కొంటూ, జీవో ఆర్.టి. నెం.70ను రద్దు చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ కోర్టులను యథావిధిగా కొనసాగించాలని అసోసియేషన్ కోరింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన వారిలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షుడు సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్, పేరాల నాగరాజు, వలవల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి సాధ్యం

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఎన్నికలు ముగిసిన తర్వాత విభేదాలను పక్కనపెట్టి అందరూ ఐక్యంగా పనిచేస్తేనే సంఘం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ తో పాటు కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిటీని అభినందించారు. ఎన్నికైన బెలిదే శ్రీనివాస్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత అందరూ ఒకే కుటుంబంగా కలిసి సంఘాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని సోషల్ మీడియా వేదికగా కాకుండా కార్యవర్గ సమావేశాల్లో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. విమర్శల కంటే నిర్మాణాత్మక సూచనలు సంఘానికి మేలు చేస్తాయని అన్నారు. సంఘంలో సేవాభావంతో పని చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. ఆర్యవైశ్య మహాసభకు ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదును మరింత విస్తరించడమే



లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలో 50 ఎకరాల భూమి కేటాయించబడిందని, త్వరలో అక్కడ భూమిపూజ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్‌లు అందించే శాశ్వత నిధిని ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకోసం రెండు కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సమాజ సేవే మహాసభ ప్రధాన లక్ష్యమని, ప్రతి జిల్లాలో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రతి రెండు, మూడు నెలలకు సమావేశాలు నిర్వహిస్తూ సభ్యుల సహకారంతో కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పెద్దల సలహాలు, జిల్లా సంఘం మార్గదర్శకత్వంతో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి ఉప్పల శ్రావణ్ కుమార్ తో పాటు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాయపూడి భవాని, ఇరుకుళ్ల రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, క్రమశిక్షణ సంఘం సంఘం చైర్మన్ బండారు రాజా , ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలామహదేవ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల ఆనంద్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, కక్కిరేణి చంద్రశేఖర్, కర్నాటి కిషన్, మాశెట్టి అనంత రాములు, తోట శ్యాం ప్రసాద్ , రాచర్ల కమలాకర్, రాచకొండ శ్రీనివాస్, ఈగ దయాకర్ గుప్తా , చల్లా లక్ష్మి ప్రసాద్, మిట్టపల్లి రమేష్, వుప్పల సత్యనారాయణ, బొమ్మిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ ల ఫోరం కమిటీ నియామకం

## ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడుగా బండమీది కిరణ్

## ప్రధాన కార్యదర్శిగా సభావత్ రాజేందర్ నాయక్

**చౌటుప్పల్ జూలై 19(జనంసాక్షి)**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు డా "సుర్కంటి శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బోదాసు స్వాతి వెంకటేష్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల కమిటీ నియమించడం జరిగింది, మండల అధ్యక్షుడిగా బండమీది కిరణ్, ప్రధాన కార్యదర్శిగా సభావత్ రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులుగా కరంటోతు శ్రీను, వాంకుడోత్ రాజు, ఎర్ర సుశీల, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెరుగు సైదులు, కరెంటోతు రాజు, కార్యదర్శిగా కరెంటూత్ సుజాత, మల్లెపల్లి నిర్మల, వాంకుడోత్ నాకి, అధికార ప్రతినిధిగా కేతావత్ గోవర్ధన్, సహాయ కార్యదర్శిగా రావుల ప్రశాంత్,



కోర్ర కవితా దశరథ, కేలోతు కృష్ణప్రియ రమేష్, గౌరవ సలహాదారులుగా పల్లె మల్లారెడ్డి, కోర్ర రాజు, లింగంపల్లి పుష్పలత నియామకం కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచులు ఎలిజాల శ్రీను పొట్ట నరసింహ, కట్కూరి భాస్కర్, ముక్కెర్ల కవితా స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# నీట్ లీక్‌పై కేంద్ర విద్యాశాఖ మంత్రిని తొలగించాలి

## సోనం వాంగ్‌చుక్ అరెస్టును ఖండిస్తూ ప్రత్యామ్నాయ పౌర సమాజం ప్రదర్శన

**ఖమ్మం రూరల్, జూలై 19 (జనంసాక్షి)**
నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, లేదంటే కేంద్ర ప్రభుత్వం ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలని ప్రత్యామ్నాయ పౌర సమాజం (అఅం) డిమాండ్ చేసింది. నీట్ వ్యవహారంతో విద్యార్థులు తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురై, కొందరు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరింది. అలాగే, లడాఖ్‌కు రాజ్యాంగ పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ తదితర డిమాండ్లతో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద గత 22 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మేగసెసే అవార్డు గ్రహీత, పర్యావరణవేత్త సోనం వాంగ్‌చుక్‌ను అరెస్టు చేసి ఆసుపత్రిలో నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని సీపీఎ నాయకులు ఖండించారు.
కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్ సెంటర్ నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, విద్యార్థులు, యువకులు, మేధావులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్, ఐ.వి. రమణారావు, రవి మారుతి, కాకి భాస్కర్, ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిషోర్, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, శేషగిరి, సురేందర్, సీపీఐ నాయకులు, బషీర్, సీపీఎం నాయకులు సుదర్శన్ రెడ్డి ,సీపీఐ (ఎం ఎల్ )మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, రమేష్ బీఆర్ఎస్ నాయకులు మహబూబ్ అలీ, ఉడుగు వెంకటేశ్వరరావు, ఎర్రమల్ల శ్రీనివాస్, పెరుమాళ్లపల్లి శ్రీనివాసులు, శోభన్, ధరావత్ రాములు, సాయిబాబా, దేవయ్య, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ రాజిలేని పోరాటాలు

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్ హాజరు

## గుర్రంపోడులో ఘనంగా ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా 11వ మహాసభలు

## కార్మికులతో భారీ ప్రదర్శన

**గుర్రంపోడు, జూలై 19 (జనంసాక్షి)**
కార్మికుల హక్కుల రక్షణ కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజిలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్ స్పష్టం అన్నారు . ఆదివారం గుర్రంపోడులో నిర్వహించిన ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా 11వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభల ప్రారంభ ముందుగా మండల కేంద్రంలో కార్మికులతో భారీ ప్రదర్శన (ర్యాలీ) నిర్వహించారు. కార్మికులు చేసిన నినాదాలతో గుర్రంపోడు పురవీధులు మారుమోగాయి. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. దేశంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిన మొట్టమొదటి సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వల్ల దేశంలో ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదవారు మరింత పేదవారిగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యులపై మోయలేని భారం వేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికలోకం కన్నెర్ర చేయాలని, కార్మికులు తిరగబడితే ఎంతటి బలమైన ప్రభుత్వాలైనా కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, రాష్ట్ర కార్యదర్శి ఎండీ. ఇమ్రాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎన్. రామస్వామి పాల్గొన్నారు. అలాగే నాయకులు కేఎస్ రెడ్డి, నూనె వెంకటేశ్వర్లు, పి. వెంకట్రావు, డి. వెంకన్న, దొటి వెంకన్న, బి. వెంకటేష్, రేపాక లక్ష్మీపతి, జాల పెద్ద నరసింహ, ఎస్ కే అమీర్, జాల చిన్న నరసింహ, లింగయ్య, ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చలం పాండురంగారావు, బంటు రాజేశ్వరి తదితరులు పాల్గొని మహాసభలను జయప్రదం చేశారు.



# జూనియర్ కళాశాలకు బాలికల హాస్టల్ మంజూరు

**కల్లూరు జూలై 19 (జనంసాక్షి)**

గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బాలికల హాస్టల్ మంజూరు చేయాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్న కోరిక ఎట్టకేలకు సహకారం అయింది.సత్తుపల్లి నియోజక వర్గంఅభివృద్ధిలో మరో కీలక మైలురాయిగా కల్లూరు ప్రభుత్వ కళాశాలకు బాలికల హాస్టల్ మంజూరు కావడం విద్యార్థినుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడే నిర్ణయం. ఎన్నో ఏళ్లుగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు ఎదురుచూస్తున్న ఈ హాస్టల్ మంజూరుతో గ్రామీణ ప్రాంతాల నుంచి ఉన్నత విద్య కోసం వచ్చే బాలికలకు సురక్షితమైన వసతి కల్పించబడుతుంది. దీంతో ఆర్థిక ఇబ్బందులు, రవాణా సమస్యలు తగ్గి మరింత మంది విద్యార్థినులు తమ విద్యను నిరాటంకంగా కొనసాగించే అవకాశం లభిస్తుంది.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ చేసిన కృషికి, ఫలితంగా సమకృత హాస్టల్ మంజూరు చేయడం జరిగింది. మండలంలోని నిరుపేద బాలికలు సరైన సౌకర్యాలు లేక దూరప్రాంతం వెళ్లి చదువుకోలేక చదువును మధ్యలోనే ఆపేయాల్సిన వస్తుంది. కళాశాలలో విద్యార్థుల్ని చేర్పించేందుకు ప్రిన్సిపాల్, కళాశాల లెక్చరర్స్ ఆధ్వర్యంలో గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న సందర్భంలో తల్లిదండ్రులు బాలికల హాస్టల్ ఉంటే కళాశాలలో చేర్పిస్తామని వారి దృష్టికి తీసుకురావడంతో. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, కళాశాల అభివృద్ధి కమిటీ నిర్వాహకులు ప్రజాప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులుఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. దీంతో స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి కల్లూరుసొంత మండలంతో పాటు తను చదువుకున్న కళాశాల కావడంతో ప్రత్యేక దృష్టి పెట్టి కళాశాల అభివృద్ధి కోసం హాస్టల్ మంజూరు చేయడం జరిగింది. దీంతో కళాశాల ప్రాంగణంలోనే ఉన్న రెండంతస్తుల భవనానికి మరమ్మత్తులు మౌలిక సౌకర్యాలు కల్పనకు నిధులు మంజూరు చేయటం జరిగింది. దీంతో మరమ్మత్తులు, భద్రతా ఏర్పాట్లు చేసి 150 మంది విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందిని ప్రిన్సిపాల్ వేమల శేఖర్ తెలిపారు. త్వరలోనే హాస్టల్ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. బాలికల హాస్టల్ మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఎమ్మెల్యే రాగమయి కీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ కి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని మండలంలోని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ వేముల శేఖర్ కోరుతున్నారు.








## విద్యారంగ సమస్యలపై ఉప ముఖ్యమంత్రి కి

# పిడిఎస్ యు వినతి

**టేకులపల్లి,జులై 19(జనంసాక్షి):**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని రొంపేడు గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రాన్ని భూమి పూజ చేసిన అనంతరం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పిడిఎస్ యు)జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె. గణేష్ సమస్యలను వివరిస్తూ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీని జిల్లాలో నేలకొల్పినప్పటికీ పూర్తిస్థాయి ప్రాధాన్యత సంతరించుకోక అనేక సమస్యలను కలిగి ఉందన్నారు. మెడికల్ కాలేజ్ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు చాలా పాఠశాలలో పక్కా భవనాలు లేవని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వసతులు కరువవుతున్నాయని పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోవి.విజయ్, ప్రశాంత్, కృష్ణ, నవ్యలు ఉన్నారు.




## సింగరేణి కుంభకోణాలపై సీబీఐ తో

# విచారణ జరిపించాలి

## కపిలవాయి దిలీప్ కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 19 (జనంసాక్షి )**

సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలపై తక్షణమే సిబిఐ చేత విచారణ జరిపించాలని, వాటాల వారిగా పంచుకుంటున్న అధికారులను, ప్రజాప్రతినిధులను అరెస్ట్ చేయాలని మాజీ ఎమ్మెల్సీ , తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ డిమాండ్ చేసారు. ఖమ్మం లోని మామిళ్ల గూడెం లో ఆర్ ఎల్ డి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దిలీప్ కుమార్ మాట్లాడుతూ.... సింగరేణి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, బొగ్గును వాటాల వారీగా పంచుకుని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆంధ్రా కాంట్రాక్టర్ల పెత్తనం పెరిగిపోయిందని, అధికారుల చేతివాటం పెరగడం వల్ల సింగరేణి మనుగడ దెబ్బ తినే ప్రమాదముందన్నారు. ఈ వ్యవహారం పై దర్యాప్తు చేపట్టి దోషులను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో నకిలీ విత్తనాల వ్యవహారం కూడా తారా స్థాయిలో ఉందని, రైతులకు వెన్నంటే ఉండే విధంగా తమ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో కలెక్టరేట్ ల ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ పార్టీ నేతృత్వంలో సెప్టెంబర్ 26న పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు దిలీప్ కుమార్ తెలిపారు. అదే రోజు అవినీతి రహిత సమాజ నిర్మాణానికి 'లక్ష్యం కోసం....లక్ష సైన్యం' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. త్వరలో జరుగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం- నల్లగొండ-వరంగల్ నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్.ఎల్.డి పార్టీలో చేరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జానీ మహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షుడు మోత్కురి వెంకటేశ్వర చారి, రాష్ట్ర అధికార ప్రతినిధి పి. వీరప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. నర్సింహ రావు, రాష్ట్ర కార్యదర్శి విశాల్, రాష్ట్ర కోశాధికారి గిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నోజు వెంకట రమణ చారి, మహిళా జిల్లా అధ్యక్షురాలు ఇటుకల లత, జిల్లా నాయకురాలు బండి నాగమణి తదితరులు తెలిపారు.

# భట్టి విక్రమార్క పర్యటనలో ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**టేకులపల్లి,జూలై 19(జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క టేకులపల్లి మండల పర్యటన సందర్భంగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, వారి జిల్లా కమిటీ సభ్యులను, రాష్ట్ర కమిటీ సభ్యులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం పట్ల సేవాలాల్ సేన అభ్యంతరం వ్యక్తం చేసింది.టేకులపల్లి మండలం లోని బోడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఖఊఅ) ఏర్పాటు చేయాలని కోరుతూ, ప్రజల ఆరోగ్య సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు వినతి పత్రం ఇవ్వాలనుకున్న ప్రజాస్వామ్య హక్కును కాలరాయడం దుర్మార్గమని సేవాలాల్ సేన నాయకులు అన్నారు.ఈ సందర్భం గా సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్ మాట్లాడుతూ టేకులపల్లి మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం, ఇక్కడి బోడు, సిద్దారం, బర్లగూడెం, జంగాలపల్లి, ఒడ్డుగూడెం, రాజారాం తండా, లచ్చగూడెం, గంగారం, కొప్పురాయి, రామచంద్ర పేట తదితర మారుమూల గ్రామాల ప్రజలు వైద్యం కోసం 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సి వస్తోంది. సరైన రవాణా సౌకర్యాలు లేక, సకాలంలో వైద్యం అందక ఎంతో మంది గిరిజనులు, అట్టడుగు వర్గాల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి అత్యంత నిరుపేద, మారుమూల ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాల కోసం బోడు గ్రామంలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని శాంతియుతంగా వినతి పత్రం సమర్పించడానికి సిద్ధమైన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులను రాష్ట్ర కమిటీ సభ్యులను ముందస్తు అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే హక్కు కూడా లేదా అని వారు ప్రశ్నించారు.వెంటనే అరెస్ట్ చేసిన నాయకులను విడుదల చేయాలని, అలాగే ఏజెన్సీ ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న బోడు గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఖఊఅ) డిమాండ్ ను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని సేవాలాల్ సేన నాయకులు డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్టు అయిన వారు జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్,జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలు నాయక్, నరేష్ నాయక్ ఉన్నారు.



## సింగారం గ్రామంలో గుర్తుతెలియని మహిళ

**ఆళ్లపెల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై చౌరవ చూపి వారి బంధువులకు అప్పజెప్పాలని కోరుతున్న గ్రామ ప్రజలు**

**ఆళ్లపల్లి జూలై 19 (జనంసాక్షి)**

మండల పరిధిలోని సింగారంలో గత 17 రోజులుగా గుర్తుతెలియని మహిళ ఉంటున్నట్లు సింగారం గ్రామస్తులు తెలిపారు.గ్రామస్తులు మాట్లాడుతూ ఆమె పేరు చిరునామాను అడుగుతే వివరాలు తెలపడం లేదన్నారు వయసు 50 60 సంవత్సరాలు పైబడి ఉంటాయని తెలిపారు ప్రతిరోజు భోజనం పెడితే తింటుందని ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై చొరవ చూపి మా సింగారం గ్రామం నుండి గుర్తుతెలియని మహిళను వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి తీసుకువెళ్లాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## గిరిజన ఆదివాసి మహిళలపై దాడిని ఖండించండి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆళ్లపల్లి మండల కార్యదర్శి బట్టు రమేష్**

**ఆళ్లపల్లి జూలై 19( జనంసాక్షి)**

అశ్వాపురం మణిబోతుల గూడెం లో గిరిజన ఆదివాసి ఆడబిడ్డలపై ఫారెస్ట్ అధికారులు విచక్షణంగా కొట్టి భయభ్రాంతులకు గురి చేసిన వారిపై వెంటనే చర్య చేపట్టాలి.ఈ సందర్భంగా ఆళ్లపల్లి మండల సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి బట్టు రమేష్ మాట్లాడుతూ అశ్వాపురం మణిబోతుల గూడెం లో గిరిజన ఆదివాసులపై మహిళలపై ఫారెస్ట్ అధికారులు దురుసుగా ప్రవర్తించి విచక్షణంగా కొట్టి భయభ్రాంతులకు గురి చేసిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని హెచ్చరించారు. వ్యవసాయమే పరమావధిగా భావించి ఏజెన్సీ లో ఉన్న గిరిజన ఆదివాసులు పోడు సాగు చేసుకున్నటువంటి వారిపై గిరిజన ఆదివాసి మహిళలపై కర్రలతో అధికారాన్ని చేతులకు తీసుకొని భయపెట్టడం మంచిది కాదని హెచ్చరించారు ప్రభుత్వాలు పోడు పట్టాలు ఇచ్చి మరల గుంజుకుంటుందని ప్రభుత్వాలకు గిరిజనులపై ప్రేమనా లేక ఫారెస్ట్ అధికారుల పైన అర్థం కావడం లేదని తెలిపారు ఇంత దారుణాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి ఫారెస్ట్ అధికారుల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి ఇప్పుడైనా ఈ ప్రభుత్వం దాడి చేసిన అధికారులపై వెంటనే సస్పెండ్ చేసి గిరిజనుల మహిళకు న్యాయం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో.మండల నాయకులు మెస్సు గోపాల్, గాదరాజు తదితరులు పాల్గొన్నారు.

### మానవ సేవే మాధవ సేవ అనే భావనతో

# ముందుకు సాగాలి?

## స్వామి శితికంఠానందజీ మహరాజ్

ఖమ్మం కార్పొరేషన్, జూలై 19 ( జనం సాక్షి ) వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ వ్యవస్థాపకులు దేవకి వాసుదేవ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంపస్‌ను ఆదివారం ఖమ్మంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం, గుట్టల బజార్‌లో శ్రీ రామకృష్ణ మిషన్, విజయవాడకు చెందిన పూజ్య స్వామి శితికంఠానందజీ మహరాజ్ ప్రారంభించారు..ప్రధానోపన్యాసం చేసిన పూజ్య స్వామి శితికంఠానందజీ మహరాజ్ మాట్లాడుతూ, రామకృష్ణ మిషన్ కేవలం సేవా సంస్థ కాదని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే సంస్థ అని అన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అనే స్వామి వివేకానందుల సందేశాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు. భగవంతుని తెలుసుకున్నవారే ప్రతి మనిషిలో దైవత్వాన్ని దర్శించగలరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుంకు బాలచందర్ మాట్లాడుతూ, అని వివరిస్తూ, విలువలు, దూరదృష్టి, విద్య, ప్రేరణ కలిసినప్పుడే చరిత్ర సృష్టించగలమన్నారు. మహిళల సాధికారత, యువతకు ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సంస్థలకు సమాజం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విహే వ్యవస్థాపకులు దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ, 2012లో స్వామి వివేకానందుల స్ఫూర్తితో సంస్థను ప్రారంభించామని తెలిపారు. పూజ్య స్వామి శితికంఠానందజీ మహరాజ్ మార్గదర్శకత్వం, మిత్రులు, సేవాభావం కలిగిన సహచరుల సహకారంతో గత 13 సంవత్సరాల్లో ఖమ్మం జిల్లాతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన 50 వేల మందికి పైగా యువతకు జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, ఉపాధి ఆధారిత శిక్షణలు అందించామని చెప్పారు. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు. అనంతరం అధ్యాపకులను సన్మానించి, ఇటీవల నిర్వహించిన ఎం.ఎస్. ఆఫీస్, బ్యూటీషియన్ శిక్షణా కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమం ముగింపులో విలువల ఆధారిత విద్య, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, సేవాభావాన్ని మరింత విస్తృతంగా సమాజంలో పెంపొందించేందుకు తన కార్యక్రమాలను విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచందర్, వ్యవస్థాపకులు, డైరెక్టర్ దేవకి వాసుదేవరావు, సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్, జయంత్ పటేల్, కేశవ్‌లాల్ పటేల్, బోనాల రామకృష్ణ, కాళ్ల పాపారావు, మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధానాచార్యులు సంతోష్ గౌతమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు.







### మొదట అశ్వారావుపేట నియోజకవర్గానికే

# సీతారామ నీళ్లు ఇవ్వాలి

## మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

**చంద్రుగొండ, జూలై 19 (జనం సాక్షి):** సీతారామ ప్రాజెక్టు నీటిని మొదట అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాలకు అందించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. చంద్రుగొండ మండలం తుంగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్థానిక రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన సీతారామ ప్రాజెక్టు అసలు డిజైన్‌ను మార్చడం వల్ల అశ్వారావుపేట నియోజకవర్గ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారుఅశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతులకు సాగునీరు అందించిన తర్వాతే మిగిలిన నీటిని ఇతర ప్రాంతాలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్టీలకు అతీతంగా రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెగ్గెల పూజ, నల్లమోతు వెంకటనారాయణ, సూరా వెంకటేశ్వర్లు, ప్రవీణ్ ప్రకాష్, చిన్నం రామకృష్ణ, సత్తి నాగేశ్వరరావు, సంకా కృపాకర్, గాదె లింగయ్య, అనుమోలు హనుమంతరావు, సంగొండి రాఘవులు, వంకాయలపాటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

## సబ్‌కలెక్టరు కార్యాలయంలో ప్రజావాణి

**భద్రాచలం జూలై 19 (జనంసాక్షి)**



భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో నేడు గిరిజన దర్బార్, సబ్‌కలెక్టరు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ తెలిపారు. ఈ కార్యక్రమాలకు అధికారులు సకాలంలో హాజరు కావాలని, ప్రజలు తమ వినతిపత్రాలను రాత పూర్వకంగా అందజేయాలని కోరారు.



గిరనజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ హతీరామ్ బావాజీ 597 జయంతి ,భోగ్ భండారు కార్యక్రమం

### లంబాడీల సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది

**చుంచుపల్లి 19 జూలై జనంసాక్షి**

చుంచుపల్లి మండలం, నందాతండా గ్రామపంచాయితి, బృందావనం గుట్టపై సుమారు 175 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన హతిరాం బావాజీ ఆలయంలో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ. జేఏసీ సెక్రెటరీ జనరల్ న్యాయవాది రమేష్ నాయక్ బాణోత్ అధ్యక్షతన జరిగిన శ్రీ హతిరామ్ బావాజీ 597 జయంతి భోగ్ బందారో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం లంబాడీ గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, డాక్టర్ బి.ఎస్ రావు, కార్పొరేటర్ ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడారు. సాక్షాత్తు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి (బాలాజీ) తో పాచికలు ఆడి గెలిచినట్టు చరిత్ర చెబుతుందని .బాలాజీ భగవాన్ అత్యంత ప్రియ భక్తుడు హతిరామ్ బావాజీ పాచికలు ఆడి గెలిచిన విషయాన్ని నమ్మలేక హతిరామ్ బావాజీని పరీక్షించడానికి రాజు గది నిండా చెరుకు ఉంచి హతిరామ్ బావాజీని అదే గదిలో పెట్టి రాత్రికి రాత్రి తినాలి అన్నారు. అంతే ఏనుగు రూపంలో వచ్చిన శ్రీ వేంకటేశ్వర స్వామి తినేసినట్టు నానుడి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఇంత మహిమ గల హతిరామ్ బావాజీని గుడిని 175 సంవత్సరాల క్రితం ధారావత్ మంచ నాయక్ నిర్మించడం గొప్ప విషయం అన్నారు. ఉబా ఏంఆ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఈ గుడికి 7 ఎకరాల భూమిని కేటాయించాలని ఈ గుట్టను జిల్లా కలెక్టర్ మైనింగ్ శాఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఆక్రమణ కాకుండా అతి త్వరలకు చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉబా ఏంఆ నాయకులు, సంత్ సాదుల సమక్షంలో ఘనంగా భోగ్ భండారో కార్యక్రమం నిర్వహించారు. భోగ్ భండారు పూజా కార్యక్రమనీ లో జేఏసీ వైస్ చైర్మన్ లావుడ్య ప్రసాద్ నాయక్, అధికార ప్రతినిధి వీరన్న నాయక్ ,ఆలయ ట్రస్టు బోర్డ్ సభ్యులు ధరావత్ లక్ష్మణ్ నాయక్ సభ్యులు, డాక్టర్ రవి నాయక్, జగదాంబ సేన వ్యవస్థాపక అధ్యక్షులు రాములు నాయక్, శంకర్ సాధు, బాలు సాధు, గురు సాధు, బదియా సాధు, రమేష్ సాధు, చంద్ర కళ శివశక్తి, టి జీ టి టి ఎఫ్ నాయకులు రమేష్, రాంజీ,శంకర్, మోహన్ నాయక్, ప్రసాద్ నాయక్, సక్రూ, హీరాలాల్, రాంబాబు, రాజు నాయక్ లంబాడి సాధువులు కుల సంఘ నాయకులు ఉద్యోగులు విద్యార్థులు హాజరయ్యారు జిల్లా నలుమూలల నుండి లంబాడీ ప్రజా ప్రతినిధులు,ఉబా ఏంఆ నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జల్లేపల్లిలో ఘనంగా వరద పాశం పండుగ

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :** ఆషాడ మాసంలో ప్రతి ఏడు నిర్వహించే విధంగా ముదిరాజుల వరద పాశం పండుగ తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో ఆదివారం నాడు ముదిరాజులు అత్యంత వైభవంగా పండుగను కిలాయిగుట్ట ప్రాంతంలో నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ముదిరాజు కుల పెద్దలు సాంప్రదాయ పూజా పద్ధతులతో గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, పండ్లు, పువ్వులతో నైవేద్యం సమర్పించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు,కుంటలు, బావులు నిండాలని, పంటలు బాగా పండాలని, చేపల సంపద పెరగాలని, గ్రామంలో అందరూ పిల్లపాపలతో ఆరోగ్యంగా, ఐశ్వర్యంతో ఉండాలని,ఐక్యత శాంతి నెలకొనాలని వారు దేవతలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నెపర్తి రవి, మండల కాంగ్రెస్ నాయకులు పొట్ల కిరణ్ కుమార్, కుల పెద్దలు దడుదల వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ సభ్యులు దడిదల అశోక్, తురక వేణు, రవి, మల్లయ్య, నాగేందర్ , హరీష్, మధు, రాజబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- **విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందని పాఠ్యపుస్తకాలు**
- **అసౌకర్యాల నడుమ మంచి ఉత్తీర్ణత సాధిస్తున్న చుంచుపల్లి పాఠశాల**
- **ప్రభుత్వాలు పట్టించుకుంటే పేద విద్యార్థులకు మరింత లాభం**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
- **సిపిఎం ఆధ్వర్యంలో చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాల సమస్యల అధ్యయనం**

**చుంచుపల్లి మండలం జనం సాక్షి 18 జూలై** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో నాలుగు వందల మంది విద్యార్థులు ఉంటే విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మూత్రశాలలు మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఇంకా పూర్తిస్థాయిలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందలేదని నూతనంగా ప్రభుత్వం నోట్ పుస్తకాలు కూడా అందజేస్తామని ప్రకటించి నప్పటికీ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందలేదని తెలిపారు. పాఠశాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పాఠశాలను పర్యవేక్షించే ప్రధానోపాధ్యాయులు పోస్టు ఖాళీగా ఉందని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలు సరిగా రావడం లేదని పాఠశాల ప్రారంభం నుంచి వంట చేసిన బిల్స్ పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు వంట సెట్టు డార్మెటరీ లేవని అసౌకర్యాల మధ్య పాఠశాల నడుస్తుందని తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పాటు పదో తరగతి పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు సాధిస్తున్న ఇలాంటి ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పనకు అవసరమైన నిధులు కేటాయిస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. అసంపూర్తిగా నిర్మించిన మూత్రశాలలు మరుగుదొడ్లు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కాంట్రాక్టర్ తో మాట్లాడిన సిపిఎం బృందం



ప్రభుత్వం మంజూరు చేసిన మూత్రశాలలు మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉండడంతో సిపిఎం నాయకత్వం కాంట్రాక్టర్ ని పాఠశాలకు పిలిపించి మూత్రశాలలు మరుగుదొడ్లు ఎందుకు ప్రారంభించట్లేదు అని ప్రశ్నించింది. ఈ సందర్భంగా స్పందించిన కాంట్రాక్టర్ రెండు రోజుల్లో మూత్రశాలలు మరుగుదొడ్లు ప్రారంభిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ నాయకులు నరసింహారావు సతీష్ బాలకృష్ణ రాములు రఘు, వెంకటేశ్వర్లు నసూర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**కల్లూరు జూలై 19(జనంసాక్షి)**
కల్లూరు మండలంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు పరామర్శ,పలుశు భకార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. కల్లూరు మండలం రఘునాథ్ గూడెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ఎస్.సి సెల్ మండల నాయకులు జాన్ పాటి. రామారావు సతీమణి ఆశా వర్కర్ శారదా ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి స్వగృహం వెళ్లి, మృతికి సంబంధించిన విషయాలు తెలుసుకొని రామారావు ని పరామర్శించి, మనోధై ర్యం కల్పించారు. శారద మృతి సంఘటనపై తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వ్యక్తిగతంగా, పార్టీ పరంగా ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా కల్లూరు మున్సిపాలిటీ 8 వార్డు పరిధిలో గల విశ్వబ్రాహ్మణ కాలనీకి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ మండల నాయకులు పోలోజుగోపాచారి మనవరాలు సత్యభామ మొదటి పుట్టినరోజు ఇటీవల జరుపుకున్న సందర్భంగా వారి స్వగృహం కు వేళ్ళి చిన్నారిని ఆశీర్వదించి , నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని దీవించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసిలు కట్టా అజయ్ కుమార్, మేకల కృష్ణ. కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు డాక్టర్ లక్కినేని రఘు, పెదకంటి రామకృష్ణ, కాటంనేని వెంకటేశ్వరరావు బీసీ సెల్ నాయకులు పోలోజు గోపాచారి, కొరకొప్పు. ప్రసాద్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బానోతు కృష్ణ,మండల మైనార్టీ సెల్ నాయకులు షేక్ కమ్లి, షేక్ జానీ, పిచ్చిరెడ్డి, శ్రీను,కృష్ణ, రఘునాథగూడెం మాజీ సర్పంచు లు కావేటి నరసయ్య, కుక్క అంజన్ రావు, పోనుగుమటి.శ్రీను,, బలుసుపాటి.జగ్గారావు, శిరసాని రాజు, పోలోజు సుధాకర్ ఆచారి, నున్న వెంకటయ్య విశ్వబ్రాహ్మణ కాలనీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .







## మొబైల్ కోర్టుల రద్దు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

### - మంత్రి పొంగులేటికి భద్రాచలం బార్ అసోసియేషన్ వినతి

**భద్రాచలం జూలై 19 (జనంసాక్షి)**
ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ కోర్టుల వ్యవస్థను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఆర్.టి. నెం.70 ను వెంటనే ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సారపాకలోని ఐటీసీ?పీఎస్‌పీడీ అతిథి గృహంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మొబైల్ కోర్టుల రద్దుతో మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు సకాలంలో న్యాయం అందడం లేదని, సివిల్ వ్యవహారాలను ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లకు అప్పగించడం వల్ల పరిపాలనా బాధ్యతలతో వారు న్యాయ విచారణలకు తగిన సమయం కేటాయించలేకపోతున్నారని అసోసియేషన్ పేర్కొంది. దీంతో గిరిజనులు న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, వారి ఆర్థిక పరిస్థితిపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని వివరించింది.మొబైల్ కోర్టులు తాత్కాలిక వ్యవస్థ కాదని, 2006లో వచ్చిన మలోత్ తిరిపి వర్సెస్ మలోత్ రుక్మిణి కేసు తీర్పులో దీనిపై స్పష్టత ఉందని అసోసియేషన్ గుర్తు చేసింది. ప్రభుత్వం ఆధారంగా పేర్కొన్న తీర్పులు, హైకోర్టు ఉత్తర్వులు తుది తీర్పులు కావని, సివిల్ న్యాయాధికారాలను తిరిగి ఆర్డీవోలకు అప్పగించాలని ఎక్కడా స్పష్టమైన ఆదేశాలు లేవని తెలిపింది.మొబైల్ కోర్టుల రద్దు రాజ్యాంగంలోని ఆర్టికల్?21 కల్పించిన త్వరితగతి న్యాయ హక్కుకు విరుద్ధమని పేర్కొంటూ, జీవో ఆర్.టి. నెం.70ను రద్దు చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ కోర్టులను యథావిధిగా కొనసాగించాలని అసోసియేషన్ కోరింది.
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన వారిలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షుడు సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్, పేరాల నాగరాజు, వలవల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ కృష్ణయ్యకు ఘన వీడ్కోలు.. నూతన ఎస్ఐ సురేష్‌కు స్వాగతం

### శాలువాతో సత్కరించిన ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, టి.యు.డబ్ల్యు.జె కమిటీ

**మాడుగులపల్లి, జూలై 19( జనం సాక్షి):**
మాడుగులపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) కృష్ణయ్య బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు మండల కేంద్రంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, టి.యు.డబ్ల్యు.జె (ఐజెచిఏ) మండల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఐ కృష్ణయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎస్ఐ కృష్ణయ్య మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతో కృషి చేశారని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నారని కొనియాడారు అనంతరం ఎస్ఐ కృష్ణయ్య మాట్లాడుతూ మాడుగులపల్లి మండలంలో తన విధి నిర్వహణకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, సిబ్బంది కి, జర్నలిస్టులకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



**నూతన ఎస్ఐ సురేష్‌కు స్వాగతం**
బదిలీపై మాడుగులపల్లి మండలానికి నూతనంగా విచ్చేసిన ఎస్ఐ సురేష్‌కు ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, టి.యు.డబ్ల్యు.జె నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తానని, అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, టి.యు.డబ్ల్యు.జె మండల కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల సమగ్ర జాబితాను పూర్తి చేయాలి

### ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కోల ఉదయభానుఉపేందర్

**హుజుర్ నగర్, (జనంసాక్షి) :**
ఓటర్ల సమగ్ర జాబితాను పూర్తిచేయాలని గోవిందపురం 8 వవార్డ్ కౌన్సిలర్ కోల ఉదయభాను ఉపేందర్ కోరారు. ఆదివారం పట్టణంలోని గోవిందాపురంలో బిఎల్ఓ చిలకబత్తిని శాంతమ్మతో కలిసి ఓటరుల జాబితా ఫారాలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోలా ఉదయభానుఉపేందర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ కి సంబంధించిన వివరాలను మంత్రి సేకరించారని తెలిపారు. రెండు రోజుల్లో జాబితాకు సంబంధించి పూర్తి సమగ్ర వివరాలతో పూర్తిచేసి ఫారాలను అధికారులకు అందజేయాలన్నారు. అర్హులైన ఓట్లను జాబితాలో ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. రెండుచోట్ల ఓట్లు లేకుండా చూసుకోవాలన్నారు. చనిపోయిన ఓట్లు కూడా జాబితా నుండి తొలగించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. 223 పోలింగ్ బూత్ పరిధిలో 1039 ఓటుకు గాను 660 ఓట్ల ఫారాలు పూర్తి చేసినట్లు బిఎల్వో తెలిపారు. డబల్ ఓటు, షిఫ్టింగ్ ఓట్లు సుమారు 60 ఉన్నాయని వెల్లడించారు. 15మంది ఓటర్లు చనిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్లు కే. నాగేశ్వరరావు, బి ఎల్ ఏ జి. రాములు, శైలజ, లక్ష్మమ్మ, కృష్ణవేణి, భద్రకాళి, అలివేలమ్మ, విజయమ్మ, బండారు లక్ష్మమ్మ, పాపమ్మ పాల్గొన్నారు.



### 20న నూతనకల్ లో, 25న హైదరాబాద్‌లో జరుగు

# నాగన్న సంతాప సభ ను జయప్రదం చేయండి

### నూతనకల్ లో పోస్టర్ ఆవిష్కరణ



**నూతనకల్ జూలై19 ( జనంసాక్షి)**
ఈనెల 20న నూతనకల్ మండల కేంద్రంలో 25న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయాలంటూ నూతనకల్ మండల కేంద్రంలో ఆదివారం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులుగా అరుణోదయ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా అరుణోదయ వ్యవస్థాపకులు కవి గాయకులు రచయిత కళాకారుడు తన ఇంటి పేరుని అరుణోదయగా మార్చుకొని గత 50 సంవత్సరాల కాలం నుండి రైతు కూలీలు కార్మికులు పీడిత ప్రజలు అన్ని వర్గాల ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తన ఆటపాటలతో ప్రజలను మేల్కొలిపి ఎంతో మందిని పోరాటాల వైపు నడిపించి ఈ దేశంలో దోపిడి పీడనలు అసమానతలు లేని మనిషిని మనిషి దోచుకునేసమాజం లేని రాజ్యం రావాలని సమసమాజ స్థాపనే ధ్యేయంగా నిత్య నిర్బంధాలను రాజ్య హింసను ఎదురుకొని పేద ప్రజల కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన చివరి శ్వాస వరకు తన ఆట పాటలతో పోరాటాలలో పాలుపంచుకొని వందలాది కార్యకర్తలను పోరాటాల వైపు నడిపించిన నిజమైన కమ్యూనిస్టుగా నీతిగా నిజాయితీగా నిలిచిన ఆదర్శమూర్తి కామ్రేడ్ అరుణోదయ నాగన్న అని ఆయన బాటలో మనమందరం నడవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎస్ వి కె లో ఈనెల 25న ఉదయం 10 గంటలకు,నూతనకల్ లో అరుణోదయ ఆధ్వర్యంలో 20న జరిపే నాగన్న సంతాప సభలో రైతు ,కూలీలు కౌవులు కళకారులు, రచయితలు, మేధావులు, అభ్యుదయవాదులు యువకులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశాలు మధు ఏఐకేఎంఎస్ నాయకులు దగ్గుల మల్లయ్య, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, గడ్డం శ్రీను, కేశబోయిన మల్లయ్య, బత్తుల వీరన్న, పంతం శ్రీను,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాదు రోడ్డులోగల మల్లెలగట్టు శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సేవాట్రస్ట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా సౌమ్యులు మారం భాస్కర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆలయ అభివృద్ధికి తన వంతుగా నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు పుర ప్రముఖులు శాలువాలతో వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**



# వీధి వ్యాపారులకు అండగా ఉంటాం..

## యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్

**ఎర్రుపాలెం జూలై 19 (జనంసాక్షి) :**
వీధి వ్యాపారులకు అండగా ఉంటామని జిల్లా యోజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ పేర్కొన్నారు అర్బన్ ఎంప్లాయిమెంట్ జస్టిస్ క్యాంపెయిన్‌లో భాగంగా ఖమ్మంలో వీధి వ్యాపారులతో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్, ఖమ్మం, అఖిల భారత యువజన కాంగ్రెస్ మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,పిలుపు మేరకు నిర్వహిస్తున్న "అర్బన్ ఎంప్లాయిమెంట్ జస్టిస్ క్యాంపెయిన్" లో భాగంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ శనివారం ఖమ్మం నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో పర్యటించి వీధి వ్యాపారులు, కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, సంక్షేమ పాలనకు కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వర్గాల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తూ వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని విమర్శించారు. నోటీసులు ఇవ్వకుండా వీధి వ్యాపారులను బలవంతంగా ఖాళీ చేయించడం అత్యంత అమానుష చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆధునీకరణ పేరుతో వీధి వ్యాపారుల దుకాణాలను తొలగించడం, సరుకులను స్వాధీనం చేసుకోవడం వల్ల వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సుమారు ఒక కోటి మంది వీధి వ్యాపారులు తమ కుటుంబాల జీవనోపాధి కోసం శ్రమిస్తున్నారని పేర్కొంటూ, స్ట్రీట్ వెండర్స్ (జీవనోపాధి రక్షణ మరియు వీధి వ్యాపార నియంత్రణ) చట్టం?2014 అమలులో ఉన్నప్పటికీ అనేక పట్టణాల్లో సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. చట్టాన్ని అమలు చేయకుండా బలవంతపు ఖాళీ చేయింపులు చేపట్టడం రాజ్యాంగం కల్పించిన జీవన హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్, వీధి వ్యాపారులను ఖాళీ చేయించే ముందు తప్పనిసరిగా చట్టబద్ధమైన ముందస్తు నోటీసులు ఇవ్వాలి. స్ట్రీట్ వెండర్స్ చట్టం?2014ను దేశంలోని అన్ని పట్టణాల్లో పూర్తిగా అమలు చేయాలి. టౌన్ వెండింగ్ కమిటీలను బలోపేతం చేసి, వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు, శాశ్వత వ్యాపార స్థలాలు కల్పించాలి. వీధి వ్యాపారుల కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనోపాధి, సామాజిక భద్రత, పిల్లల విద్యకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని అందించాలని కోరారు. ఈ సమస్యపై కేంద్ర



ప్రభుత్వం వెంటనే స్పందించి వీధి వ్యాపారుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వీధి వ్యాపారులకు న్యాయంజరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టేందుకు యువజన కాంగ్రెస్ సిద్ధంగా ఉందని వేజెండ్ల సాయికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ అంజనీ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ గౌడ్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్స్ జంగం రాజేష్, సన్నీ యాదవ్, మండల అధ్యక్షులు రామకృష్ణ, నిమ్మల నాగేశ్వరరావు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు కొండూరి హృదయ్ కిరణ్, దారేల్లి రాకేష్, యడ్లపల్లి, తరుణ్, ఉసికల జీవరత్నం, తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### ✧ సారపాకలో మొక్కల పెంపకం

**బూర్గంపహాడ్ జూలై 19 (జనంసాక్షి)**
రోటరీ డిస్ట్రిక్ట్ 3150 పిలుపు మేరకు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటిసి పిఎస్‌పిడి అనుబంధ సంస్థ 'రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర' ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సారపాకలోని భాస్కర్ నగర్‌లో ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, పండ్ల మొక్కలను ఈ సందర్భంగా నాటారు. ఈ కార్యక్రమానికి ఐటిసి యూనిట్ హెడ్ శైలేంద్ర సింగ్, సారపాక గ్రామ సర్పంచ్ కిశోర్ శివరాం నాయక్, రోటరీ క్లబ్ కార్యవర్గ అధ్యక్షులు రోటేరియన్ ఆర్.పి. సింగ్, కార్యదర్శి డేవిడ్ ఆలివర్, ఎస్.బి.యు హెడ్ కె. రాంబాబు, హెచ్.ఆర్ డి.పి. రాయ్, డి. చెంగల్రావుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు డి.వి.యం. నాయుడు, సంజయ్ దబడే, సాయిరాం, రంజిత్, మురళి కృష్ణ, మురళీధర్, సూర్యప్రకాష్, శివరామ కృష్ణన్, తిరుపతి రావులతో పాటు టిఎన్టియుసి యూనియన్ లీడర్ హరిప్రసాద్ పాల్గొన్నారు. అలాగే కాంట్రాక్టర్లు అయిన లంకల దుర్గా ప్రసాద్, సత్యనారాయణ, బసప్ప రమేష్, మోషేబు, మహేష్ రెడ్డి, రోటరెక్ట్ సభ్యులు చరణ్, రమ్య, సంగీత్, శ్రావణి, జగదీష్‌లతో పాటు స్థానిక గ్రామ ప్రముఖులు, వార్డు మెంబర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ○ మోరంపల్లి బంజరలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభం..
- ○ రూ.2.20 కోట్ల బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..



**బూర్గంపహాడ్ జూలై 19 (జనంసాక్షి)**
పూరి గుడిసెల్లో నివసించే ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అలాగే మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆదివారం బూర్గంపహాడ్ మండలంలోని మొరంపల్లి బంజర గ్రామంలో ఆవుల రమణ దంపతుల ఇందిరమ్మ గృహాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం పినపాక పట్టినగర్ నుంచి ఉప్పుసాకకు వెళ్లే మార్గంలో రూ. 2.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రాష్ట్రంలో పూరి గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన అన్ని వర్గాల నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. రైతులకు రెండు పంటలకు రైతు భరోసా అందిస్తూ వ్యవసాయానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పినపాక నియోజకవర్గంలో తొలి విడతలో 4,500 ఇందిరమ్మ ఇళు మంజూరు చేయగా, రెండో విడతలో మరో 2,000 ఇళ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. బూర్గంపహాడ్ మండలానికి 675 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే 325 ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు. సీతారామ కాలువల ద్వారా దోమలవాగు చెరువుకు నీరు విడుదల చేసి రైతులు రెండు పంటలు సాగు చేసుకునేలా చర్యలు తీసుకున్నామని, భవిష్యత్తులో దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసే ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ విద్యా చందన, తహసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, ఎంపీడీఓ జమలా రెడ్డి, హౌసింగ్ పీడీ శంకర్, మాజీ సొసైటీ చైర్మన్ కోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యా ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## మధిర కు ఇంజనీరింగ్ కాలేజ్ ఒక వరం..

## ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు జీవోను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

### విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

**మధిర, జూలై 19 (జనంసాక్షి):** సమాజ అభివృద్ధిలో కీలక భాగం అయిన విద్య అన్ని వర్గాల ప్రజలకు అందాలనే సదా ఉద్దేశంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిరకు ఇంజనీరింగ్ కాలేజీ ఎంత అవసరమో అనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి మధిరకు ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయటం మధిర ప్రాంతానికి ఒక వరం లాంటిదని అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విద్యాప్రదాతాగా కొనియాడుతున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల అధ్యక్షులు పారుపల్లి విజయ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కోన దని కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చాలా రామకృష్ణ రంగా హనుమంతరావు జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు తదితరులు మాట్లాడుతూ మధిర ప్రాంతానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఎంతో అవసరమని పేద బడుగు బలహీన వర్గాలకు ఇది ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర ప్రాంత అభివృద్ధికి ఇప్పటికే వందల కోట్ల రూపాయలు కేటాయించి ఆగు త్రాగునీరు విద్య వైద్యం ఆరోగ్యం అనేక అంశాలపై దృష్టి పెట్టారు దానిలో భాగంగానే మధిర కి ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయించడం ఎంతో గొప్ప విషయం అని ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయటంలో విద్యా ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. మధిరకు ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయటం పట్ల ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి కశ్రీ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కూడా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు జీవో పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, ఎర్రిపాలెం నాయకులు మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి చిట్టిబాబు తన్నీరు రామకృష్ణ రంగా శీను చింతకాని మండలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆషాఢ తొలి ఆదివారం.. అంకమ్మ తల్లి ఆలయంలో భక్తి వెల్లువ

## ○వైభవంగా అన్న ప్రసాద వితరణ ○భారీగా తరలివచ్చిన భక్తులు



**అన్నపురెడ్డిపల్లి, జూలై 19 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీ అంకమ్మ తల్లి, గోపయ్య?తిరుపతమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో ఆషాఢ మాసం తొలి ఆదివారం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం ఆషాఢ మాసం తొలి ఆదివారం సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఆషాఢ సారెను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ పానగంటి రాఘవులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, గ్రామ పెద్దలు వనమా గాంధీ, సుగ్గల నరసింహారావు, చల్లా రమేష్ తదితరులు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికత నడుమ ఘన విజయవంతమైంది.



## నా భూమి నాకు ఇప్పించండి..

**ఖమ్మం రూరల్, జూలై 19 (జనంసాక్షి)**
ఖమ్మం రూరల్ మండలం లోని గోళ్లపాడు గ్రామానికి చెందిన 104 ఏళ్ల వెలుతురు భద్రమ్మ తన కుటుంబానికి చెందిన సర్వే నంబర్-310 భూమిని అక్రమంగా ఆక్రమించారని ఆరోపిస్తూ ఆదివారం విలేకరుల సమావేశంలో న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ1965లో తన భర్త కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన పత్రాలు, వారసత్వ ఆధారాలను కుటుంబ సభ్యులు మీడియా ముందు ఉంచారు. ఈ వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటికీ న్యాయం జరగలేదని తెలిపారు. సర్వే నంబర్-310 భూమిపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని భద్రమ్మ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను కోరారు.



## భక్తి శ్రద్ధలతో గుర్రాల చెరువు గ్రామంలో

# ఆషాడ బోనాలు

### బోనం ఎత్తుకున్న కాసాని పద్మ,కౌన్సిలర్ ఉదయ జ్యోతి

**అశ్వారావుపేట జూలై19, (జనంసాక్షి):**
తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన ఆషాఢ మాస బోనాల వేడుకలు. గుర్రాల చెరువు గ్రామంలో ఘనంగా జరిగాయి. ఆషాఢంలో అమ్మవారిని పూజిస్తే సుఖసంతోషాలు, వర్షాలు కురిసి పంటలు పండుతాయని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో గ్రామ దేవతకు బిఆర్ఎస్ నాయకురాలు కాసాని పద్మ బోనం ఎత్తుకుని గ్రామ వీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఆమె వెంట అశ్వారావుపేట మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్, ప్రముఖ వైద్యురాలు డా. భూక్యా ఉదయ జ్యోతి కూడా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**ఆషాడ మాస విశిష్టత**
ఆషాఢ మాసంలో గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంప్రదాయం. అమ్మవారికి బోనం సమర్పిస్తే అనారోగ్యాలు తొలగి, గ్రామంలో సుఖశాంతులు నెలకొంటాయని పెద్దల నమ్మకం. ఈ నెలంతా గ్రామాల్లో బోనాలు, పూజలు, అన్నదానాలు జరుగుతాయి.

**డైవాంశతో సాగిన ఊరేగింపు**
ఉదయం నుండే గ్రామంలో కోలాహలం నెలకొంది. మహిళలు కొత్త చీరలు ధరించి, తలపై బోనాలు, పసుపు కుంకుమతో అలంకరించుకుని "బోలో బోనాలమ్మా" నినాదాలతో ఆలయానికి చేరుకున్నారు. డోలు, మంగళ వాయిద్యాలతో వాతావరణం భక్తిమయంగా మారింది.
కాసాని పద్మ మాట్లాడుతూ, "అమ్మవారి కృపతో గ్రామంలోని ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు ఉండాలని, రైతులకు మంచి వర్షాలు పడి పంటలు పండాలని కోరుకున్నాం" అని అన్నారు.
డా. ఉదయ జ్యోతి మాట్లాడుతూ, "ఇలాంటి సాంప్రదాయాల ద్వారానే మన సంస్కృతి నిలబడుతుంది. ప్రజలందరూ భక్తితో పాల్గొనడం అభినందనీయం" అని తెలిపారు.

**అన్నదానం - ప్రత్యేక పూజలు**
బోనాల అనంతరం గ్రామంలో అన్నదానం నిర్వహిస్తున్నట్టు స్థానిక పెద్దలు తెలిపారు. సాయంత్రం గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు, హారతి ఇచ్చి భక్తులు ప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానికులు, మహిళా సంఘాల సభ్యులు, పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తీజ్ పండుగ బంజారాల సాంప్రదాయాలకు ప్రతీక

**టేకులపల్లి,జూలై 19(జనంసాక్షి):**
తీజ్ పండుగ బంజారాల సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి ఏడాది శ్రావణమాసంలో రాష్ట్రవ్యాప్తంగా బంజారాలంతా ఒకే తేదీలలో జరుపుకుంటూ ఐక్యతను చాటుకుంటారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం జై సేవాలాల్ జై జగదంబ దేవి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉమ్మడి పంచాయతీ సర్పంచ్,ప్రతి తండా నాయక్-కార్భరి, రాజకీయ నాయకులు, విద్యావంతులు, మేధావులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. శ్రావణమాసంలో జరిగే గిరిజన ఏకైక పండుగ తీజ్ పండుగ కాబట్టి ప్రతి తండాలో నాయక్-కార్భరి ఒకే రోజు,తేదీ నాడు చేయాలి అని, ప్రకటన చేయడం జరిగింది. "14-08-2026" ఘవ్ గాలేరో, శుక్రవారం సాయంత్రం 7:30 గంటలకు,15-08-2026 తీజ్ బోయోరో శనివారం, ప్రారంభం "23-08-2026" నాడు కాడావో-తీజ్ వేరాయోరో.... తీజ్ పండుగ బంజారా మహిళల భక్తి, సంస్కృతి, సంప్రదాయాల కు ప్రతీక.ప్రకృతి పట్ల ప్రేమను,కుటుంబ సౌభాగ్యాన్ని, ఐక్యతను చాటే ఈ పవిత్ర పర్వదినం మన సంస్కృతిని తరతరాలకు అందించే గొప్ప ఆచారంగా భావిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుడి ధర్మకర్త భూక్య గన్నా నాయక్, మంతు సేవాలాల్ మహారాజ్,భూక్యా దళ్ సింగ్ నాయక్, బానోత్ మోతిలాల్ నాయక్, మాను నాయక్, బోడ మంచా నాయక్, భూక్య కిషోర్ సింగ్ నాయక్, బోడ పుణ్య-గంగా నాయక్, భూక్య లాలు నాయక్, మూడ్ హుస్సేన్ నాయక్, హలవత్ స్వామి నాయక్, బోడా మోతిలాల్ నాయక్, మూడు బిచ్చు నాయక్, మూడ్ రమేష్, హమాలీ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి మాధవి కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా ప్రధానం




**కల్లూరు జూలై 19(జనం సాక్షి)**
మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండపల్లి శ్రీమన్నారాయణ కుమార్తె కొండపల్లి మాధవి పిహెచ్డి పూర్తి చేయడంతో డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రొఫెసర్ సి. కృష్ణ మోహన్ పర్యవేక్షణలోఆమె ఐఐటి హైదరాబాదులో పీహెచ్డీలో పరిశోధన, చేస్తూ మారుతున్న వాతావరణ పరిస్థితులలో స్వయంప్రతిపత్తి డ్రైవింగ్ కోసం ఒక ఏకీకృత పర్సెప్షన్ పైప్‌లైన్‌ను అభివృద్ధి చేశారు . ఇందులో డేటాసెట్ సృష్టి, అంచనా, గుర్తింపు, విభజన, దృష్టి-భాషా అవగాహన , పునరుద్ధరణ వంటి అంశాలు ఉంటాయి. ఇది నిరంతర వాతావరణ మార్పులను నిర్వహించడం పర్యవేక్షణలో తన పీహెచ్‌డీ థీసిస్‌ను విజయవంతంగా సమర్పించినందుకు డాక్టర్ కొండపల్లి మాధవికి ఐఐటి హైదరాబాదులో జులై 18న జరిగిన 15వ కన్వర్షన్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం, పలువురు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆధ్వర్యంలో కొండపల్లి మాధవికి డాక్టర్ఆఫ్ ఫిలాసఫీ పట్టాను ప్రధానం చేశారు. కల్లూరు మండలం వెన్నవల్లిగ్రామానికి చెందిన కొండపల్లి మాధవి ఐఐటి లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, అభినందనలు తెలిపారు. అదే విధంగా గ్రామంలోని ప్రముఖులు డాక్టర్ మాధవి కి అభినందనలు తెలిపారు.



## కాలంకానికాలంలో వేప చెట్టుకి వేపపూత..కాయలు.. కాల మహిమ!

ఈ భూమి మీద ఉన్న వృక్ష సంపదకు సహజ గుణం ఉంటుంది. వాటి సహజ గుణాలను అనుసరిస్తూ వివిధ కాలాలలో పూత పూసి కాయలు కాస్తుంటాయి. వీటిలో వేపచెట్టు మార్చి ఏప్రిల్ కాలాలలో వచ్చే ఉగాది పండుగకుమాత్రమే పూత పూసి కాయలు కాస్తుంటాయి. కానీ వేప తన సహజ గుణానికి విరుద్ధంగా జూన్,జులై మాసంలో పూత పూసి కాయలు కాసి ఆశ్చర్య పరుస్తుంది. కాల మహిమ అంటే ఇదేనేమో...
**పెనుబల్లి. జనంసాక్షి**



# సాంస్కృతిక రంగంలో మార్పులు ద్వారా మెరుగైన సమాజం

## పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా



**బోనకల్,జూలై 19 (జనంసాక్షి):** సాంస్కృతిక రంగంలో మార్పులు ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన స్టడీ సర్కిల్ లో సాంస్కృతిక రంగంలో మార్పులు అనే అంశంపై ఆయన మాట్లాడారు. కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రత్యామ్నాయ శ్రమైక జీవన సౌందర్యం వెల్లివిరిసే సమాజంకోసం అభ్యుదయ కవులు, కళాకారులు, రచయితలు పని చేయాలని పల్లా కొండలరావు కోరారు. రాజుల కాలం నుండి కవులు, కళాకారులు, రచయితలు ఒకే రకంగా లేరన్నారు. నేడు కూడా దోపిడీ శక్తులకు భజన చేసే వారు, వాటిని నిరోధించేందుకు ప్రయత్నం చేస్తున్నవారూ ఉన్నారన్నారు. సమాజంలో సంప్రదాయాలను యథాతథంగా కొనసాగేలా ఉండే కార్యక్రమాలు, సంస్కృతిని కాకుండా ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిని నిర్మించేందుకు, వాటిని ప్రజలు ఆచరించేలా చైతన్య పరిచేందుకు రచనలు, కళలు దోహదం చేయాలన్నారు. దేశంలో ప్రశ్నించే, ఆలోచింపజేసే, ప్రగతిశీల శక్తులను నిలువరించే దుకు, నిర్బంధించేందుకు పాలకులు కుట్రలు చేస్తున్నారని, వాటిని నిస్సిగ్గుగా బహిరంగంగా సమర్థించే లంపెన్ శక్తులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కళ కల కోసమో, కాసుల కోసమో కాకుండా ప్రజలను జాగృతం చేసేందుకు ఉపయోగపడాలన్నారు. నేటి కార్పొరేట్ సంస్కృతిలో పాలకులను పొగుడుతూ పాటలు రచించి సంపాదించేవారు, వాటి ఆధారంగా డిజేలతో విష సంస్కృతివైపు యువతను నడిపిస్తున్నశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను ఆలోచించకుండా, ప్రశ్నించకుండా, పోరాటాలవైపు మళ్ళకుండా చేసే సాంస్కృతిక కార్యక్రమాలకు భిన్నంగా ఆచరణలో ప్రత్యామ్నాయ కార్యక్రమాలు, కళలు రూపొందించేందుకు అభ్యుదయ రచయితలు ముందుకు రావాలని, వారిని ప్రజలు కాపాడుకోవాలని, ప్రోత్సాహం అందించాలని కోరారు. ఇది జరుగుతుంటే సమాజం మళ్ళీ అంధకారంలోకి నెట్టబడడం ఖాయమన్నారు. ప్రస్తుతం దేశంలో దుర్మార్గమైన, ప్రమాదకరమైన సంస్కృతిని పెంచేందుకు పాలకులు ప్రయత్నం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కిలారు సురేష్, గుగులోతు నరేష్, బొప్పాల రమేష్, చేపూరి వెంకటేశ్వర్లు, కొండేటి అప్పారావు, జొన్నలగడ్డ సునీత, కుక్కల కోటేశ్వరరావు,కూచిపూడి మురళి, కొసాని సూర్యప్రకాష్ రావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, గండు సైదులు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య రాజకీయ వైస్ చైర్మన్ గా కేశెట్టి



**టేకులపల్లి, జూలై 19 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రామచంద్రపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి ఖాదర్ బాబుకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకమయ్యారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం ఆర్యవైశ్య కమిటీ జిల్లా అధ్యక్షులు దారా రమేష్, కేశెట్టి ఖాదర్ బాబుకి నియామకు ఉత్తర్వులు అందజేశారు. ఈ నియామకానికి కృషి చేసిన ధారా రమేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, తనపై అపూర్వ నమ్మకం కలిగిన ఆర్యవైశ్యులందరి కోసం తన వంతు కృషి చేస్తానని, ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, అందుకు తన వంతు రాజకీయపరంగా ప్రభుత్వ పరంగా తన వంతు కృషి చేస్తానని కేశెట్టి ఖాదర్ బాబు తెలిపారు.

## ఘనంగా ముత్యాలమ్మకు బోనాల వేడుక

**ఎర్రుపాలెం జూలై 19 (జనంసాక్షి) :** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఎర్రుపాలెం గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి ఆషాఢ మాసం బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయాలకు చేరుకుని అమ్మవారికి సమర్పించారు.డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, మంగళ వాయిద్యాల నడుమ బోనాల ఊరేగింపులతో, ప్రభ బండ్లు కట్టుకొని గ్రామం లో కలియతిరిగారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజల సహకారంతో బోనాల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



# నూతన సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**మధిర, జూలై 19 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో మాజీ ఎంపీ, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి సహకారంతో ఇల్లూరు గ్రామంలో ముస్లిం కాలనీలో రూ 5.5 లక్షల నిధులతో సిసి రోడ్డుకు సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లూరు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరికి, కాంగ్రెస్ జిల్లా నాయకులు జవ్వాజీ ఆనందరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోటా వీరయ్య వార్డు నెంబర్స్ ముస్లిం పెద్దలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### తీర్థాల సంఘమేశ్వరుని దేవస్థానంలో

# టెండర్ బహిరంగ వేలం ప్రకటన

**ఖమ్మం రూరల్, జూలై 19(జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని సంగమేశ్వరుని దేవస్థానం పరిధిలో పులిహోర ప్రసాదం విక్రయ హక్కును టెండర్?కమ్?బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహక అధికారి (ఈవో) ప్రకటించారు.దేవస్థానం ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 వరకు ఒక సంవత్సరం కాలానికి ఈ హక్కును కేటాయించనున్నారు. ఇందుకు కనీస డిపాజిట్ రూ.25,000గా నిర్ణయించారు. టెండర్ దరఖాస్తులను జూలై 20 నుంచి 21 వరకు కార్యాలయంలో పొందవచ్చని, జూలై 22 ఉదయం 10 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అదే రోజు ఉదయం 11 గంటలకు దేవస్థాన కార్యాలయంలో టెండర్లు తెరిచి, అనంతరం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.టెండర్‌లో పాల్గొనే వారు నిర్ణయించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎంపికైన కాంట్రాక్టర్ నిర్ణీత గడువులో ఒప్పంద ప్రక్రియ పూర్తి చేసి, దేవస్థాన నిబంధనల మేరకు ప్రసాదాల విక్రయం నిర్వహించాల్సి ఉంటుందని ఈవో స్పష్టం చేశారు.ఆసక్తి గల వారు పూర్తి వివరాలకు దేవస్థాన కార్యాలయాన్ని లేదా నోటిఫికేషన్‌లో పేర్కొన్న సంప్రదింపు నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఇస్రో చారిత్రక ప్రయోగంలో ఖమ్మం యువ ఇంజినీర్

## దేశ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ మిషన్‌లో శ్రీ చైతన్య పూర్వ విద్యార్థి వినయ్ కుమార్..



**ఖమ్మం రూరల్, జూలై 19(జనంసాక్షి):** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శ్రీహరికోటలో విజయవంతంగా నిర్వహించిన భారతదేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ ప్రయోగంలో ఖమ్మానికి చెందిన శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఓ రీసెర్చ్ పూర్వ విద్యార్థి వినయ్ కుమార్ ఇంజినీర్‌గా బాధ్యతలు నిర్వహించి అరుదైన ఘనత సాధించారు.మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన వినయ్ కుమార్, తన ప్రతిభతో దేశ అత్యున్నత అంతరిక్ష పరిశోధనా సంస్థ నిర్వహించిన కీలక రాకెట్ ప్రయోగంలో భాగస్వామి కావడం ఖమ్మం జిల్లాతో పాటు ఆయన చదివిన విద్యాసంస్థకు గర్వకారణంగా నిలిచింది.విద్యార్థి దశలో పొందిన సాంకేతిక నైపుణ్యం, ప్రాక్టికల్ శిక్షణ, క్రమశిక్షణ, పరిశోధనా దృక్పథమే ఈ స్థాయికి చేరుకోవడానికి దోహదపడిందని కళాశాల యాజమాన్యం చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య సాయి, గీతిక పేర్కొన్నారు. అలాగే వినయ్ కుమార్ సాధించిన ఈ విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, ఉన్నత లక్ష్యాలతో కృషి చేస్తే ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి మరింత కీర్తి తీసుకురావాలని అధ్యాపకులు, విద్యార్థులు ఆకాంక్షించారు.

# పిండిప్రోలు హత్యా ఉదంతం

## మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**తిరుమలాయపాలెం జూలై 19 (జనంసాక్షి)** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న దారుణ హత్య ఉదాంతం పై స్థానిక శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నగల కోసం వృద్ధురాలైన సుగుణమ్మను దొంగలు అత్యంత ఘోరంగా గొంతుకోసి హత్య చేసిన విషయం తెలిసిందే. ఆదివారం పిండిప్రోలు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె భర్త చెన్నా జనార్ధన్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామంలో స్థానిక ప్రజలతో మరియు నాయకులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను, అక్కడి భయాందోళనలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.



**పోలీస్ కమిషనర్‌కు నిన్ననే లేఖ:** ఈ ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నిన్నటి రోజునే (శనివారం) ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ కి అధికారికంగా లేఖ రాశారు. పిండిప్రోలు తన సొంత గ్రామం అయినందున, ఈ దారుణ ఘటనతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి తక్షణమే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి, నిందితులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని సీపీ ని కోరారు. ఇలాంటి ఘోరాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి పూట పెట్రోలింగ్‌ను తీవ్రతరం చేయాలని, ఆయన లేఖ ద్వారా డిమాండ్ చేశారు. నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చామకూరి రాజ్ కుమార్, గ్రామ పెద్దలు చామకూరి వెంకన్న, చామకూరి సునీల్ చిట్టి, చామకూరి కిరణ్, వార్డ్ నెంబర్ పసలది ముత్తయ్య, చామకూరి కృష్ణయ్య , ఊడుగుల బిక్షం, టిఆర్ఎస్ మండల నాయకులు బిల్లగిరి ధనంజయ, బి ఆర్ ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గుంటి పుల్లయ్య బిల్లగిరి వెంకటేశ్వర్లు పగిడిపల్లి బాబు వంగూరి బాబు ఏళ్లే కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి



సూర్యాపేట(జనంసాక్షి):
వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని మాజీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని మణి డెంటల్ హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన దేవా డిజిటల్ స్టూడియోను ఆయన ప్రారంభించి మాట్లాడారు.మారుతున్న కాలానికి అనుగుణంగా వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా ఫోటో అండ్ వీడియోగ్రఫీ సేవలు అందించాలని అన్నారు.ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మారుతున్న ట్రెండ్ కు అనుగుణంగా సేవలు అందించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు తీకుట్ల లాలు, పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్, కోశాధికారి రాపర్తి మహేష్, నాయకులు నజీర్, రవి, సందీప్, నందు, శేఖర్, మధు, ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ఐక్యత అవసరం

### జిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు కిషోర్ కుమార్



**నల్లగొండ, జూలై 19,(జనంసాక్షి):**
నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, బోయవాడలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రభుత్వ యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యశాల (వర్క్‌షాప్) లో ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయుల సమస్యలు, హక్కులు, పదోన్నతులు, సంఘ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయులందరూ ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవడం సాధ్యమవుతుందని అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైదులు రెడ్డి మాట్లాడుతూ, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న ఎస్ ఎల్ పి ను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించి, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. దీంతో పర్యవేక్షక పోస్టులను భర్తీ చేసి విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.గౌరవాధ్యక్షుడు కాసం ప్రభాకర్ జిటిఏ సంఘం ఏర్పాటు, అవసరం, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు గురించి వివరించారు.నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంపత్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల నుంచి వంద మందికి పైగా ఉపాధ్యాయులు కార్యశాలలో పాల్గొనడం జిటిఏ పునర్వైభవానికి నిదర్శనమని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. స్వామి, జాయింట్ సెక్రటరీ హరిశంకర్, జీజీహెచ్ఎంఏ ఉపాధ్యక్షుడు ధర్మా నాయక్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదయ్య, అసోసియేట్ అధ్యక్షుడు బద్రీనాథ్, జాయింట్ సెక్రటరీ సైది రెడ్డి, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి మురళి, నల్గొండ పట్టణ కమిటీ అధ్యక్షుడు ముని, జనరల్ సెక్రటరీ శివప్రసాద్, మహిళా కార్యదర్శి నీరజ, జిటిఏ నల్గొండ గౌరవ అధ్యక్షుడు బుచ్చిరాములు, ప్రవీణ్, జంగయ్య, లింగయ్య, బొజ్జా లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై యువత పోరాడాలి

**చిలుకూరు, జూలై 19,(జనంసాక్షి):**
చిలుకూరు మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా మూడోవ మహాసభను కస్తూరి అప్పారావు ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మేకల శ్రీనివాస్ జెండాను ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై యువత తిరుగుబాటు చేయాలని యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చేసే రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని దేశాన్ని అభివృద్ధి పేరుతో కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని రాష్ట్ర ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ లక్షలాది ఉద్యోగ అవకాశాలను కాలరాస్తున్నారని మరోవైపు కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఎకనామి పేరుతో శాశ్వత ఉద్యోగాలనే అంతం చేసే కుట్ర జరుగుతుందని చదివిన యువత ఉద్యోగాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే పాలకులు మాత్రం ప్రచారాలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల్ల ధనుంజయ నాయుడు, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగరాజు, సైదులు, వీరన్న, శ్రీను, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, షేక్ సాయి బల్లి, ఎస్.కె లతీఫ్, గుండు వెంకటేశ్వర్లు బత్తిని హనుమంతరావు ప్రజా సంఘాల బాధ్యులు పిల్లుట్ల కనకయ్య, రెమిడాల రాజు, చిలువేరు ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్త్రీ శక్తి సమభావన సంఘం భవన నిర్మాణనికి శంకుస్థాపన

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం,దొండపాడు గ్రామంలో స్త్రీ శక్తి సమ భావన సంఘం భవన నిర్మాణాని కి ఆదివారం ఉదయం 11 గంటలకు స్థలదాతలు కొండా రామిరెడ్డి సుందర మ్మల జ్ఞాపకార్థం కుమారులు కొండా శివరామకృష్ణా రెడ్డి,కొండా కృష్ణారెడ్డి, కొండా శ్రీధర్ రెడ్డి,కొండా సుదర్శన్ రెడ్డి, కొండా నరోత్తమ రెడ్డి లు భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ స్త్రీ శక్తి భవనానికి ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా వివో 1 కింద పది లక్షల రూపాయలు మంజూరు కాగా దాతల సహకారంతో ఐదు సెంట్లు స్థలమును సేకరించరు.ఈ కార్యక్రమం లో దొండపాడు గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య,పిఏసిఎస్ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి,ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండా వీరారెడ్డి,గోపిరెడ్డి పుల్లారెడ్డి,నరా ల వెంకటరెడ్డి,నరాల సత్యనారాయణ రెడ్డి,లిఫ్ట్ చైర్మన్ మల్లెల వెంకటరెడ్డి, వార్డు సభ్యులు,సమ భావన సంఘ వివోలు వాడకోప్పుల లక్ష్మి,మార్తల రూప,సమభావన సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యావేత్త కాస రామ్మూర్తికి ఘన నివాళి



**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రముఖ విద్యావేత్త, అధ్యాపకులు కాసా రామ్మూర్తి దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు, మాజీ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు పాల్గొని కాస రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యను కేవలం బోధనా వృత్తిగా కాకుండా సమాజ నిర్మాణానికి సాధనంగా భావించి, దశాబ్దాల పాటు ఉపాధ్యాయుడిగా, అధ్యాపకుడిగా ఎందరో విద్యార్థుల జీవితాల్లో స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తి కాసా రామమూర్తి అని కొనియాడారు.క్రమశిక్షణ, విలువలు, సేవాభావంతో కూడిన ఆయన జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమని అన్నారు.విద్యార్థుల్లో జ్ఞానంతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యారంగానికి ఆయన అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అవసరం

- **విజ్ఞాన్స్‌లో ప్రారంభమైన బీటెక్ తొలి సంవత్సరం తరగతులు**
- **పట్టుదల, సమయపాలనతోనే ఉన్నత విజయాలు సాధ్యం**
- **విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

**భూదాన్ పోచంపల్లి, జూలై 19 (జనం సాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం బీటెక్ తొలి సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పాల్గొని మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, నిరంతర అభ్యాసం అవసరమని అన్నారు. పంచసూత్రాల అమలు, నాణ్యమైన బోధన, కౌన్సిలింగ్ విధానం వల్లే తమ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలుస్తున్నారని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, జీవితంలో విజయం సాధించేలా సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేవీ కృష్ణ కిశోర్ మాట్లాడుతూ స్పష్టమైన లక్ష్యం, క్రమశిక్షణ, సమయపాలనతో కెరీర్‌లో రాణించవచ్చని అన్నారు. అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య నిరంతరం నేర్చుకునే తపన ఉండాలని సూచించగా, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు లక్ష్యసాధనలో పట్టుదలే విజయానికి పెట్టుబడని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## మాన సిక దివ్యంగుల ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

హాలియా జనం సాక్షి జులై 19
హాలియా క్లబ్ అధ్యక్షుడు పో ట్టుమత్తు వెంకటేష్ తనయుడు మణిదీప్ జన్మదిన వేడుకలు ఆదివారం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం మానసిక దివ్యాంగులకు అన్న సాదా వితరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఆడంబరాలకు పోకుండా దివ్యాంగుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతృప్తిగా ఉందని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ విధంగానే జరుపుకోవాలని పేర్కొన్నారు

